

మురళీమోహనరావు

# మిస్టర్ సుబ్బారావ్ ఇన్ సిటీ ఎట్ ఎలక్షన్ మూమెంట్

ప్రతి ఐదేళ్ళకు వచ్చే ఎలక్షన్‌లు కాకుండా రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల ఫలితాలు మెయిన్ ఎలక్షన్‌పై మంచి ప్రభావం చూపుతాయని పోటీ చేసే పార్టీలు ఎలాగైనా గెలిచి తీరాలి అని రాజకీయ అస్త్రాలు ప్రయోగిస్తున్నారు. రాత్రింభవళ్ళు అనేది లేకుండా తెగ కష్టపడి ఎన్నికల ప్రచారంలో సంపూర్ణంగా మునిగిపోయారు.

ఆరోజు అర్ధరాత్రి దాటినా వీధి నుండి వినిపించే ఒక రాజకీయనాయకుని ఉపన్యాసానికి చెవులు బాదుకుంటున్నాడు సుబ్రావ్... "కాబట్టి ఓటరు మహాశయులారా!... మీ ఓటు నాకే వేయండి... చక్రం తిప్పినట్లు మన ప్రాంతాన్ని తిప్పేస్తా... నా మాటలు నమ్మండి... భార్యాబిడ్డలపై, ఉంపుడు గత్తె పై ప్రమాణం చేసి మరీ చెబుతున్నా. నన్ను గెలిపించండి. మీ ఓట్లు 'ఎక్స్'పార్టీ నా కొడుకులకు వేయకండి... వాడు మహాపెద్ద రౌడీ. వాడు ఎంతటి లోఫర్‌గాడంటే... పదేళ్ళక్రితం మేమిద్దరం కలిసి ఒక ఇంట్లో పాతికవేలు దొంగలించాం. వాడు నాకు పన్నెండువేలు ఇచ్చి, తను పదమూడు వేలు తీసుకున్నాడు. చూశారా... ఎంతటి ద్రోహ బుద్ధి గలవాడో... అదే రోజులలో ఇదే ప్రాంతంలో పదమూడు ఖూనీలు చేసి ఉరి శిక్ష తప్పించుకున్న రంగయ్యను నేను నా ఇంట్లో దాచి దొంగ పాస్‌పోర్ట్, ఇజా చేయించి... పాకిస్తాన్‌కు పంపి పదివేలు మాత్రమే తీసుకున్నాను... చూశారా... నా హృదయం ఎంతటి ఉన్నతమైనదో... అందుకే ఓట్లు నాకివ్వండి..."

సుబ్రావ్ నేలకేసి తల బాదుకున్నాడు. ఆ రాత్రి నిదుర లేక నరక యాతన అనుభవించాడు.

తెల్లవారుజామున ఇంటి తలుపులు విరిగేలా తలుపు తట్టడంతో ఉలికిపడి లేచాడు సుబ్రావ్.

తలుపులు తెరువగా 'నాయకుడు యూనిఫామ్'లో నిలుచున్న వ్యక్తి నమస్కారం చేసి " నేను నిన్నటి వరకు మీ ఇంట్లో పాలుపోసిన రామయ్యను బాబుగారు. ఏం చేయను సర్... పెళ్ళికెదిగిన ముగ్గురు పిల్లలు వున్నారు నాకు... ఇంట్లో ఎన్ని ఖర్చులు లెక్కలేదు... పెరిగిన ధరలు,... ఏగలేక చస్తున్నాను. అందుకే నాలుగు డబ్బులు సంపాదించి పెట్టుబడిలేని వ్యాపారం కాబట్టి రాజకీయంలోకి దిగాను. 'క్యూ' పార్టీలో టికెట్ దొరికింది నిన్న... ఎమ్.ఎల్.ఏ. గా మీరంతా గెలిపిస్తారని ఆశగా నిలబడ్డాను. ఇంతకు ముందు, పాలలో వెన్నతీసి నీళ్ళుకలిపి, లీటర్‌కు పావ్ లీటరు తక్కువ పోసిన 'చేదు అనుభవాలు' మరిచిపోయి ఇక నిజాయితీపరునిగా గుర్తించి ఓటువేయండి... నేను గెలవగానే మన వీధిలో 'గ్రీన్ సర్టిఫికెట్ వేశ్యల'

'నువ్వు త్వరగా పిల్లల్ని కనే ఖాళీ ప్రాజెక్ట్ కాకూడదు...' భార్యను బిగియార కౌగిలించుకుంటూ ఆమె చెవిలో గుస గుసలాడాడు కిశోర్.

'ఊ...' సిగ్గుతో మెలికలు తిరిగింది భార్య.

'అందుకనీ..." చెప్తూ అర్థోక్తిగా ఆగాడతను.

అతని ముఖంలోకి తలెత్తి చూసింది భాను.

'అందుకనీ... ఐదేళ్ళపాటు మనం బ్రహ్మచర్యం అవలంభించాలి!'

పక్కలో బాంబు పడ్డట్లుగా అదిరిపడింది భాను. కాసేపటికి తనే తేరుకొని సిగ్గువిడిచి మార్గం సూచించింది నిరోధ్‌లున్నాయిగా...'

'వాటితోనూ మోసపోయిన జనం బోలెడుమందున్నారు. మనం ఎంత ఎడమైతే అంతగా యవ్వనం కాపాడుకున్నట్లు! ఏమంటావ్...'

ఇంకేముంటుంది భాను?

రవిని కాదనుకొని ఇతన్ని చేపట్టినందుకు తనకీ శాస్తి జరగాల్సిందేనని మూగగా నాపోయింది.

ఆ వేళ...



తను సన్నగా హమ్మింగ్‌తో షవర్‌బాత్ ఒంటికి సోపు పట్టిస్తూ అలవోకగా [illegible] కేసి దృష్టి సారించింది.

అంతదాకా ఫ్రీగా ఉంచిన నగ్న శరీరాన్ని

# సుబ్బారావు జీవిత మజిలీలు

కుటీరాలు నిర్మింపజేస్తాను. ఇక్కడే ఒక ప్రభుత్వ సారాకొట్టు కావాలని, రెండు బార్‌లు... అందులో క్యాబరే డ్యాన్సులు పెట్టాలని అసెంబ్లీలో బల్లగుద్ది మరీ వాదిస్తా...నన్నే గెలిపించండి...'' అని వెళ్ళిపోయాడు.

సుబ్బారావ్ బుర్ర మరోసారి బరబర బరమని తిరిగింది. పొద్దున్నే మనసంతా అదోలా ఐపోగా 'దేశం ఎటుపోతోంది చెప్మా' అనుకుని బ్రష్‌తో పళ్ళు తోముకుని స్నానం చేయ బాత్రూంలోకి వెళ్ళాడు. అంతలో నలుగురు పెద్ద మనుషులు జొరబడ్డారు. సుబ్బారావ్ ఆశ్చర్యపోతున్నాడు. ఒకవ్యక్తి సుబ్బారావ్ టవల్ లాగేసి, బనియన్ విప్పి, డ్రాయర్ కిందికి లాగాడు. మరోవ్యక్తి మగ్ తో తలంటు పోయసాగాడు.

''అరరరరరరే... అట్ల పరేషాన్ కాకుసోదరా... మమ్మల్ని గుర్తుపట్టలేదా సోదరా... 'జడ్'పార్టీ తరపున పోటీచేసేవే సహృదయరావ్‌ని. ప్రజాసేవ చేయాలని ఎన్నాళ్ళుగా వున్నప్పటికీ ఈనాడు అవకాశం దొరికింది. మీ సేవచేసే అదృష్టం కల్పించండి'' అంటూ ఒంటికి సబ్బుపూసి ఒళ్ళు రాస్తున్నాడు...

సుబ్బారావ్ ఒళ్ళు మండింది. ''ప్రజాసేవంటే ఇదికాదహే... సాంఘిక విషయాలలో సహకరించాలి కాని ఇలా పర్సనల్ విషయాలలో కాదు...'' అన్నాడు కంట్లో జారిన నురగకు బాధపడుతూ.

''అమ్మమ్మమ్మమ్మమ్మ... ఎంతమాట... అన్ని విషయాలలో మీకు అండగా వుండాలన్నదే మా ప్రత్యేకత... అన్నట్లు మీ ఓటు మాకే వేయండి''అని బలవంతాన స్నానం ముగించి పొడి గుడ్డతో ఒళ్ళంతా శుభ్రంగా తుడిచారు.

''యిక చాలు... మిగతావి నేను చేసుకుంటాను'' చిరాకుగా అన్నాడు.

''మీకాశ్రమెందుకు సర్?? మేమూ లేమూ?? మీరు హాయి గా విశ్రమించండి.'' అని డ్రాయర్ తొడిగి ప్యాంటు షర్ట్ వేసి టక్ సరిచేసి, నూనెతో తల మాలిష్ చేసి దువ్వి, ముఖానికి పౌడర్ వేశారు.

సుబ్బారావ్ ఒళ్ళు మండుతోంది. కోపం అణుచుకుంటూ ''యిక చాలు... మీ సేవలు తగలడ... నా పెళ్ళాం కూడా ఇలా చేసి తగలడదు. నన్ను చంపేస్తున్నారు...'' సిగ్గుతో కుదించుకు పోతూ అన్నాడు గిల్టీగా ఫీలవుతున్నాడు.

ఆ తరువాత ఒకవ్యక్తి ప్లేట్‌లో అన్నం, పప్పువేసి పసపస కలిపి గోరుముద్దలు పెట్టబోయాడు.

''నేను తింటానులేవయ్యా మగడా...'' అన్నాడో లేదో నోట్లో అన్నం జొప్పించి బుగ్గపై

# హే గోపీ లోలా!



తంగారుగా మూసుకున్నది. చెక్కిళ్ళు లజ్జతో రాగరంజితాలయ్యాయి.

'ఎవరక్కడ?' అరిచింది కోపంగా.

తలుపుకున్న చిన్న రంధ్రం గుండా ఎంత సేపట్నుంచి లోపలి సౌందర్యం తిలకిస్తున్నదో, మిలమిల మెరుస్తున్న కన్ను... తన అరుపుతో అదృశ్యమైంది.

గబగబా స్నానం ముగించి డ్రెస్ చేసుకొని వెలుపలికొచ్చింది. డ్రాయింగ్ రూంలో మ్యాగజైన్ తిరగేస్తున్నాడు రవి. ఇంట్లో అందరూ బంధువుల ఇంట పెళ్ళి జరుగుతుంటే వెళ్ళారు.

ఎప్పుడొచ్చాడో పిల్లిలా లోనికి, అవకాశాన్ని సద్వినియోగపర్చుకున్నాడు.

'నీ నిర్వాహకం నాకు తెలియదనుకోకు రవీ! నిగ్రహం లేకుంటే అది ప్రేమే కాదు. శారీరక వాంఛ పెళ్ళాయ్యాక ఉండడంలో తప్పులేదు. పెళ్ళికిముందు ఆశించడమే క్షమార్హం కాదు!' నిట్టూరుస్తూ అతనికి ఎదురుగా వచ్చి నిల్చున్నా తలెత్తాడు కాదు.

ఏదో గిల్టీ కాన్షెన్!

ఏమీ ఎరుగనట్లే పలకరించింది 'ఇప్పుడేనా రావడం?'

'ఔను!' ఎంత నిబ్బరంగా చెప్పినా, స్వరంలో తొట్రుపాటును కప్పి పుచ్చుకోలేకపోయింది.

తను ఇంకేదో అనబోయింది.

అప్పుడే బయట్నుంచి ఎవరో వస్తున్న అలికిడయింది.

'నాకు తెలుసులే నువ్వే పీపింగ్ టాయ్‌వని. మరీ అలా బిగుసుకు కూర్చోకు! నాకేవాళ్ళేమనుకుంటారు, ఇప్పట్నుంచే నిన్ను అదుపులో పెట్టుకున్నానని అపార్థం చేసుకోరనా?' ఈ అర్థం మొత్తాన్ని తెలివిగా ఒకే ఒక్క మాటలో కుదించింది...

'బీ రిలాక్స్!' అంటూ.

అలాంటి సంఘటనలెన్నో ఉన్నాయి. రవికి ఆడపిచ్చి జాస్తి అని నిరూపించడానికి.

ఆ యావలో అందుబాటులో ఉన్న స్త్రీలను వలేస్తూ తన్నెక్కడ నిర్లక్ష్యం చేస్తాడో అన్న భయంతోనే చేజేతులారా అంతటి నిండు మగసిరిని, సింహం పట్టును జారవిడుచుకుంది.

ఇప్పుడు వగచి ఏం లాభం?

ఒప్పుకోని ఆడదాన్ని 'రేప్' చేసయినా కామం తీర్చుకుంటాడు మగవాడు. అదే సంసార పక్షం ఆడదాని వంతుకొస్తే...

ఎటూ తేల్చుకోలేక, తన్ను తాను కంట్రోల్ చేసుకోలేక లోలోనే ఆక్రోశించింది భాను. 'ఇప్పుడేం చేయను రామా?'

'యూ ఫూల్! రాముడు తగనివారాలు తీర్చడానికి...' ఆమె అంతరాత్మ.

'మరి నాకిక శరణ్యం?'

'గోపీలోలుడ్ని అడుగు!'

'హే!గోపీలోలా!!' ఈ కిశోర్‌లో నిజమైన కిషోర్‌ాన్ని మేల్కొలుపు...'

— వి.యం.యస్. స్వాతి

వ్వ్...వ్వ్...వ్వ్... ముద్దాడి'' మెత్తగ అడిగితే లేదనేది లేదుగా... మన ఓటు జెడ్ పార్టీకే కదా... మెల్ల మెల్లగా...'' అని మచ్చికచేసి... ''మరువకండి, సర్... మీ ఓటు మాకే అని ఇకనైనా తల్లి మీద ప్రమాణం చేసి చెప్పండి... అన్నట్లు ఇంట్లో ఆడవాళ్ళు వున్నారా? మీకులాగే వాళ్ళ సేవ చేయాలి కద...'' అన్నాడు ఒకడు.

సుబ్రావ్ గతుక్కుమన్నాడు... ఉద్దేశం మంచిదే కావచ్చుకాని... తన ప్రేయసి బట్టలు వూడదీసి స్నానాల గదిలో ఒంటికి సబ్బురుద్దడం... హమ్మ... కెవ్వున అరిచి ''లె...లె...లేదు... అంతపని చేయకండి... మీ కుటుంబం, స్నేహితుల ఓట్లు మీకేనని భగవంతునిమీద ప్రమాణంచేసి మరీ చెబుతున్నా దయచేయండి... మరోసారి మాసేవకై రాకండి... అన్నాడు చేతులు జోడిస్తూ నలుగురు ఆశ్చర్యపోయారు. సుబ్రావ్ అలా ఎందుకు గాబరా పడుతున్నాడో అర్థం కాలేదు. తమ ప్రవర్తనలో లోపం లేదుకదా? అనుకున్నారు.

సాయంత్రం ఆఫీసు నుండి వచ్చే సమయంలో ఆఫీసర్ సుబ్రావ్‌ని పిలిచి, ''గుడ్... సుబ్రావ్ రియల్లీ యువర్ గ్రేట్... ఎకౌంటెంట్ ఎకౌంట్స్ బాగా చేశావ్... అవును... ఈసారి నువ్వు ఓటు ఎవరికేస్తున్నావ్?...'' అడిగాడు అనుమానంగా చూస్తూ.

సుబ్రావ్ తలగొక్కుని ''జెడ్‌పార్టీ వాళ్ళకేస్తానని ఉదయమే ప్రామిస్ చేశాను...'' అన్నాడు.

ఆఫీసర్ కోపంగా లేచి సుబ్రావ్ కాలర్‌పట్టి ''అనుకుంటూనేవున్న... పాలలో కారంపొడి కలుపుకుని తాగేముఖం నువ్వూను... రాక్షసుడా... నీచుడా... ఎకౌంట్స్‌లో అన్నీ బూతులే... దుర్మార్గుడా... ఎమ్.కామ్. చదివి ఆ మాత్రం లెక్కలు చేయలేవా?'' అని కాలర్ పట్టి కుదించసాగాడు.

సుబ్రావ్ బుర్ర తిరిగింది. ఏమిటా ప్రవర్తన అనుకుని ''సర్... మీరు జెడ్‌పార్టీ అభిమానులు కారా సర్...?'' భయంగా అడిగాడు.

''కనిపించట్లా... బొట్టుపెట్టి చెప్పాలా?''

''మరే పార్టీ సర్...''

''పి'పార్టీ...'' అన్నాడు.

సారీ సర్... నా ఓటు పి పార్టీ వారికే... మా కుటుంబం, స్నేహితులఓట్లు పి. పార్టీకే పడేలాచేసి గెలిపించ ప్రయత్నిస్తాను.

ఆఫీసర్ కాలర్ వదిలి ''గుడ్... వెరీగుడ్... అలా వుండాలి— ఎకౌంట్స్ సూపర్బ్. త్వరలోనే నీకు ప్రమోషన్ వచ్చే ఏర్పాట్లు చేస్తాను. మైడియర్ సుబ్రావ్...'' అన్నాడు.

సుబ్రావ్ చమటలు తుడుచుకుని బయటపడ్డాడు... అప్పటికే చీకటి పడింది... రోడ్డుపై లైట్లులేవు. అంతలో ఒకస్త్రీ సుబ్రావ్‌కు కన్నుగీటి... ''కమాన్... మీ సేవలో గంటసేపు...''

''ఎందుకు?... ఎవరు నువ్వు?'' గుడ్లు మిటకరిస్తు అడిగాడు.

''తెలీదా?... క్యూపార్టీవారు నన్ను నెలసరి జీతంతో 'మీ సేవలో' ఉద్యోగమిచ్చారు. మీకేం భయంలేదు. డాక్టర్ చేత ఉచిత వైద్య సదుపాయం కూడా కలదు...'' అన్నాడో లేదో సుబ్రావ్ బ్రతుకుజీవుడా అన్నట్లు పరుగెత్తుకుంటూ పారిపోయాడు.

కొంత దూరంలో నలుగురు తాగుబోతులు సుబ్రావ్ చుట్టుముట్టి ''షార్... మన ఫల్ పార్టీ ప్రెషిడెంట్ మీ సేవకోసమని నాటుషార సప్లయి శేషాడు... నీ ఓటు గాడిద గుర్తుకే షుమా... కమాన్ లెటో అవ్ ఎంజేయ్...'' అని నాటుసార ప్యాకెట్ నోటికి అందించాడు.


సుబ్రావ్ ముక్కు మూసుకుంటు ''నాకేఅలవాటు లేదు...'' అన్నాడో లేదో ఒక కత్తి లేపి ''నాయాల... ప్రీగావస్తే తాగనంటావు బే... తాగు... లేదా పేగులు తీస్తా...'' అని పైకి వచ్చాడు.

సుబ్రావ్ కిక్కురుమనకుండా తాగేసి అక్కడే కూలబడిపోయాడు మత్తుతో.

అంతలో ఆకలిగావున్న నాలుగు కుక్కలు చుట్టుముట్టాయి.

(వచ్చేవారంలోగా సుబ్రావ్ బ్రతికున్నాడని తెలిస్తేనే ఈ శీర్షిక కంటిన్యూ అవుతుంది)

దురికిమోహనరావు




చవిటి పర్రైన... చెట్లు నాటిన
చంద్రకాంతలు పూవునా?
రుద్రభూమిలో మండు సెగలలో
మందారాలు వికసించునా?
ఎండిపోయి, బండబారి,
మూడశిలలై మారిపోయిన
హృదయపు ఎడారులలో
మరుమల్లెల సౌరభం విరియునా?
ఓ మనిషీ
అందరూ నీ కన్నలే, అమ్మలే; కానీ
అక్కలూ, తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ
వీరి గతేమిటి? వీరినెవరు చూస్తారు?
నీ ఆలు బిడ్డలనెవరు చూస్తారు?
ప్రతిస్త్రీ నీ ఆలికాదు;
వెలయాలంతకంటే కాదు;
హృదయసీమల ప్రేమబీజాలు
నాటుకో
ప్రేమ అంటే కామం మాత్రమే
కాదురన్నా
ఆనంద పుష్పాలు పూయించుకో
అమృత ఫలాలను కోసుకో
కోసుకున్నవి తోటివారితో పంచుకో,
పంచుకోనుటలోనే ఆనందమున్నది
దాచుకొంటే దోచుకొంటారన్నా
అది మహాదారుణం కాదా
మనిషివై పుట్టావు... మనసును
మరుభూమిగా చేసుకోకు
మందార రవముగ మల్లెతోటగా
మార్చుకో
సుమ సౌరభాలను వెదజల్లు బాబూ!

'వసుబంధు'


అక్రమంగా భూమిని స్వాధీనం
చేసుకునే పెద్ద మనుషులు!
కారణం లేకుండానే అరెస్టు చేసే
పోలీసులు!
ఈ సమస్యల్లో చిక్కుకునే వాళ్ళ
పరిస్థితి ఏమిటి? ఏం చేయాలి?
సమస్యల పరిష్కార మార్గం కోసం
ఫ్లాష్ పాయింట్
శీర్షిక చూడటమే!
త్వరలో ప్రారంభం